ఘనంగా మిలాద్ ఉన్ నబీ


జడ్చర్లలో మిలాద్ ఉన్ నబీ ర్యాలీ


మహమ్మదాబాద్‌లో..


కొత్త మొల్గరలో..


దేవరకద్రలో..

జడ్చర్ల టౌన్: పట్టణంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మైమన్ మసీద్ నుంచి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. మదర్సా ప్రాంగణంలో రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సీఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

దేవరకద్ర: పట్టణంలో గురువారం మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు బుధవారం రాత్రి స్థానిక మసీదులో ప్రార్థనలు చేశారు. జాగారం నిర్వహించారు. ఉదయం ప్రార్థనలు నిర్వహించిన తరువాత ప్రవక్త బోధనలు వినిపించారు. ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

అత్యవసర సమయాల్లో రక్తదానం గొప్పది

స్టేషన్ మహబూబ్‌నగర్: అత్యవసర సమయాల్లో రక్తదానాన్ని మించిన గొప్ప కార్యక్రమం లేదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకొని టీమ్ సోషల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర కన్జ్యూమర్ ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహెమాన్, రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, మల్లు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. మసీదుల్లో ప్రార్థనలు చేశారు.

భూత్పూర్: మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాలల్లో వేడుకలు నిర్వహించారు.

నిమజ్జనానికి తరలిన గణపతి


మహమ్మదాబాద్‌లో నిమజ్జనానికి బయలుదేరుతున్న వినాయకుడు


నవాబుపేటలో మహిళల కోలాటం

దేవరకద్ర రూరల్: నియోజకవర్గంలోని గ్రామాల్లో గురువారం గణపతి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. వేలం పాటల్లో లడ్డూను దక్కించుకోవడానికి పోటీ పడ్డారు. డోకూర్ లోని పూకట్‌నగర్‌లో ప్రతిష్ఠించిన గణనాథుడి లడ్డూను రూ.1.50 లక్షలకు మందడి సత్యం, మణెమ్మ దంపతులు దక్కించుకున్నారు.

నవాబుపేట: మండల కేంద్రంలో నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, ఎంపీపీ అనంతయ్య, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, సర్పంచ్ గోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట: అప్పంపల్లిలో వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణపయ్యను గురువారం నిమజ్జనానికి తరలించారు.

మహమ్మదాబాద్: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గణనాథులను గురువారం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. గాధిర్యాల్ బీసీకాలనీలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సర్పంచ్ వెంకట్రాం రెడ్డి, ఎంపీటీసీ కోట్ల రాములమ్మ, ఉపసర్పంచ్ రామకృష్ణ యువకులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: మున్సిపాలిటీలోని బోయపల్లిలో గురువారం నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు.


గాధిర్యాల్‌లో..


బోయపల్లిలో..


అప్పంపల్లిలో..


దోకూర్‌లో..

క్లుప్తంగా

30న మెగా వైద్యశిబిరం



దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 30న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జట్టి నర్సింహారెడ్డి తెలిపారు. జెడ్పీటీసీ అన్నపూర్ణ, ఎంపీపీ రమాదేవి, వైస్ ఎంపీపీ సుజాత తదితరులతో కలిసి గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అదేవిధంగా అక్టోబర్ 4 న మంత్రి హరీష్‌రావు 100 పడకల ఆస్పత్రి శంకుస్థాపన, తదితర కార్యక్రమాల కోసం నియోజకవర్గానికి వస్తారని వివరించారు. బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



చిన్నచింతకుంట: సీతరాంపేట శివారులోని మన్నెపు వాగునుంచి గురువారం తెల్లవారు జామున గ్రామానికి చెందిన తెలుగు మధు, కైసర్ అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. వారిపై కేసునమోదు చేసినట్లు ఎస్‌ఐ శేఖర్ తెలిపారు.

వికారాబాద్‌లో కలిపేదాకా పోరాటం



గండీడ్: మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలిపే దాక ఉద్యమాన్ని కొనసాగిస్తామని సాధన సమితి నాయకులు తేల్చి చెప్పారు. మండల కేంద్రంలో గురువారం పదో రోజు దీక్ష కొనసాగించారు. జంగంరెడ్డి పల్లి గ్రామస్తులు మద్దతు తెలిపారు. సర్పంచ్ హన్మంతు తదితరులు ఉన్నారు.

ముత్యాలంపల్లిలో బైక్ చోరీ

అడ్డాకుల: ముత్యాలంపల్లికి చెందిన గొల్ల శ్రీను ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. బుధవారం రాత్రి శ్రీను తన ఇంటి ఆవరణలో బైక్‌ను నిలిపారు. కాగా అర్ధరాత్రి తర్వాత గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. గురువారం ఉదయం బైక్ కనిపించకపోవడంతో శ్రీను ఊరంతా గాలించాడు. తర్వాత అడ్డాకులకు వెళ్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నేడు ధర్నా

మహబూబ్‌నగర్ రూరల్: దళితులకు 101 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ సౌధా కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించనున్నట్లు కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆది విష్ణువర్ధన్ తెలిపారు. గురువారం ఏనుగొండలో ఉచిత విద్యుత్ అర్హుల జాబితా రూపకల్పన కోసం సర్వే నిర్వహించారు. పట్టణ ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, నాయకులు శ్రీను, రాములు, వేణుగోపాలస్వామి తదితరులు పాల్గొన్నారు



గుంతల రోడ్డుతో నరకం


నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

దేవరకద్ర రూరల్: నియోజకవర్గంలోని పలుగ్రామాలకు సరైన రోడ్డుమార్గం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే గురువారం లక్ష్మీపల్లి గ్రామస్తులు నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మూసాపేట సమీపంలోని అంతరాష్ట్ర రహదారి నుంచి లక్ష్మీపల్లి, హజీలాపూర్, చౌదర్‌పల్లి గ్రామాల మీదుగా స్విట్స్ కళాశాల సమీపంలోని రాయిచూర్ ప్రధాన రహదారికి కలిపే విధంగా రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక రూపొందించిన అధికారులు రూ. 23 కోట్లతో 2017లో పనులను ప్రారంభించారు. కాగా కాంట్రాక్టర్ పనులను లక్ష్మీపల్లి వరకు చేసి మధ్యలోనే వదిలేశాడు. దీంతో మిగిలిన దారి వర్షాల కారణంగా పెద్ద గోతులు ఏర్పడి నరకంగా మారింది. విషయంపై అధికారులకు, నాయకులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు. పెండింగ్ పనులు పూర్తి చేయకపోతే ఆందోళన చేపడతామని గురువారం హెచ్చరించారు. కార్యక్రమంలో అమరేందర్ రెడ్డి, గోవర్ధన్, వెంకటేష్, లక్ష్మయ్య, రామంజనేయులు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జాషువా స్ఫూర్తితో పోరాటం చేద్దాం


నివాళి అర్పిస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: గుర్రం జాషువా స్ఫూర్తితో దళితుల హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.కుర్మయ్య పేర్కొన్నారు. గుర్రం జాషువా జయంతిని పాతపాలమూరులో గురువారం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు ఎ.సత్యం, ఆది విష్ణువర్ధన్, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అభిలాష హెల్పింగ్ అండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ఎస్.సరోజనమ్మ, న్యాయవాది రవిప్రకాష్, శ్రీరామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: గుర్రం జాషువా జయంతి వేడుకలను గురువారం జడ్చర్లలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. నాయకులు కృష్ణయాదవ్, నడిమింటి శ్రీను, శశికిరణ్, వడ్లని శేఖర్‌యాదవ్, విజయ్‌కుమార్, రాఘవేంద్రలు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి


భూత్పూర్‌లో సమ్మెలో పాల్గొన్న ఆశావర్కర్లు

భూత్పూర్: ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్ అన్నారు. గురువారం భూత్పూర్‌లో సమ్మెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అనురాధ, యాదమ్మ, మంజుల పాల్గొన్నారు.

దేవరకద్ర: మండల కేంద్రంలో గురువారం ఆశావర్కర్లు చెవిలో పువ్వులతో నిరసన తెలిపారు. బాలసరస్వతి, లక్ష్మి, రాజమణి, మహేశ్వరి పాల్గొన్నారు.

గండీడ్: ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని యూనియన్ మండల అధ్యక్షురాలు నహీద డిమాండ్ చేశారు. గురువారం మండలం కేంద్రంలో ధర్నా నిర్వహించారు. కృష్ణమ్మ, సత్యమ్మ, భగవంతమ్మ, సుశీల, పాల్గొన్నారు.


దేవరకద్రలో..

కుల నిర్మూలనకు కృషిచేద్దాం

చిన్నచింతకుంట: కుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి జేఎస్ దేవదానం అన్నారు. గురువారం లాల్‌కోటలో కుల,మత నిర్మూలన సభ నిర్వహించారు. జ్యోతిరావు పులే సేవలను కొనియాడారు. డివిజన్ కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జేఎస్ దేవదానం

రాష్ట్రస్థాయి పోటీలకు జడ్చర్ల క్రీడాకారుల ఎంపిక



జడ్చర్ల టౌన్: కరీంనగర్‌లో ఈనెల 30న జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జడ్చర్ల క్రీడాకారులు ఎంపికయినట్లు కోచ్ శ్రీనివాస్ తెలిపారు. వీరిలో జ్ఞానేశ్వర్, కార్తీక్, భవితేజ, పౌర్ణమి, జీవన్, ప్రకాష్, అక్షయ, నందిని, రమ్య, మధు తదితరులు ఉన్నట్లు వివరించారు. క్రీడాకారులను గురువారం అభినందించారు. రాష్ట్ర క్రీడల్లో రాణించి జడ్చర్లకు పేరు తీసుకురావాలని సూచించారు.

కొండచిలువ పట్టివేత



అడ్డాకుల: వేముల సమీపంలో గురువారం సుమారు 6 అడుగుల పొడవున్న కొండచిలువ సంచారం కలకలం రేపింది. గ్రామానికి చెందిన హోటల్ రాజు వ్యవసాయ పొలం సమీపంలో అదే గ్రామానికి చెందిన సందుల కృష్ణయ్య, ఉన్ని ఆంజనేయులు గొర్రెలు, మేకలను మేపుతున్నారు. ఈక్రమంలో కొండ చిలువ వాటి వద్దకు వచ్చి గొర్రెలపై దాడి చేయడానికి యత్నించింది. వెంటనే కాపరులు గమనించి తమ జీవాలను దూరంగా తరలించారు. తర్వాత గ్రామానికి చెందిన గుజ్జుల గణేష్‌నాయుడుకు ఫోన్ చేసి పిలిపించారు. ఆయన వచ్చి కొండ చిలువను పట్టుకున్నారు. గాజులపేట అటవీ ప్రాంతంలో వదిలేసినట్లు చెప్పారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి

భూత్పూర్: కర్వెనకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ గడ్డం రంగారెడ్డి బుధవారం హఠన్మారణం చెందాడు. దీంతో గురువారం మాజీ ఎమ్మెల్యే డా.మల్లురవి, డీసీసీ మాజీ అధ్యక్షుడు ఓబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు వెంకట్ నర్సింహారెడ్డి, మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు తరలి వచ్చి నివాళి అర్పించారు.

మహానగరంగా పాలమూరు




జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ కాన్సెప్ట్‌లను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పాలమూరును మహానగరంగా మారుస్తామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. పట్టణంలోని వివిధ జంక్షన్లలో రూ.మూడు కోట్లతో చేపట్టిన సుందరీకరణ పనులు పూర్తయ్యాయి. దీంతో గురువారం రాత్రి అప్పన్నపల్లి వద్ద బటర్ ఫ్లయింగ్ ట్రీ, బైపాస్ కూడలిలో తీర్చిదిద్దిన తల్లి-బిడ్డ, బటర్ ఫ్లై, పాలకొండ వద్ద హ్యాండ్ ఫౌంటెయిన్, కొత్త కలెక్టరేట్ ఎదురుగా అర్బన్ కాన్సెప్ట్‌లను ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బైపాస్ రోడ్డుకు సెంట్రల్ లైటింగ్ త్వరలో పూర్తవుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, కౌన్సిలర్ రామాంజనేయులు, ఎంఈ యు.బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెసీమల్లో ప్రగతి వెలుగులు

మహబూబ్‌నగర్ రూరల్: ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ పల్లెసీమల్లో ప్రగతి వెలుగులు విరజిమ్ముతున్నాయని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంతో కరువు ప్రాంతంలో ప్రజల కష్టాల తొలగిపోయాయని అన్నారు. గురువారం మండల పరిధిలోని ఫతేపూర్, జైనల్లీపూర్, లాల్యానాయక్ తండా, తువ్వగడ్డ తండాల్లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వచ్చే ఏడాది నాటికి పాలమూరు ప్రాజెక్టుతో ఫతేపూర్‌తో పాటు జిల్లాలోని చెరువులన్నీ నింపి పంట భూములకు కృష్ణా జలాలను తీసుకువస్తామని అన్నారు. ఐటీ కారిడార్, అమర రాజా పరిశ్రమల్లో వేలాది మంది ఇక్కడి యువతకు స్థానికంగానే ఉద్యోగావకాశాలు కల్పిస్తామని అన్నారు. రాష్ట్ర కన్జ్యూమర్ ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్, ఎంపీపీ సుధాశ్రీ, జెడ్పీటీసీ సభ్యురాలు పి.వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ కె.అనిత, రైతుబంధు కమిటీ జిల్లా డైరెక్టర్ మల్లు నర్సింహారెడ్డి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

తల్లీకొడుకు అదృశ్యం

జడ్చర్ల: నసరుల్లాబాద్‌కి చెందిన రజిత(28),ఆమె కుమారుడు గౌతమ్(03) కనిపించకుండా పోయారని పోలీసులు తెలిపారు. ఈమేరకు రజిత తల్లి పెద్దింటి వెంకటమ్మ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గురువారం సీఐ రమేశ్‌బాబు తెలిపారు. బాదేపల్లి నిమ్మబాయి గడ్డ ప్రాంతంలో ఉంటున్న తన కుమారుడి ఇంటికి వచ్చిన రజిత, గౌతమ్‌తో పాటు ఈనెల 27న అదృశ్యం అయ్యిందని వెంకటమ్మ వివరించారు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వృద్ధురాలు..

జడ్చర్ల: స్థానిక మాధవరావు కాంపౌండ్‌కు చెందిన తెప్ప చంద్రకళ(64) గురువారం తమ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని కుమారుడు శివకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు వారు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

యువతి..

అడ్డాకుల: కందూర్ గ్రామానికి చెందిన 20 ఏళ్ల యువతి శ్రీలత అదృశ్యమైనట్లు ఏఎస్‌ఐ మన్నెం తెలిపారు. ఈనెల 23 నుంచి కనిపించకుండా ఎక్కడికో వెళ్లిపోయిందన్నారు. దీంతో ఆమె తల్లి చంద్రకళ గురువారం ఠాణాలో ఫిర్యాదు చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ వివరించారు.

ఏకగ్రీవంగా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఎన్నిక



మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఎన్నిక గురువారం ఏకగ్రీవమైంది. రాష్ట్ర అసోసియేషన్ పరిశీలకుడు జాయ్ స్వాములు, ఎలక్షన్ ఆఫీసర్ జియావుద్దీన్‌ల ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎస్పీ వెంకటేశ్, కార్యదర్శిగా జి.భానుకిరణ్, కోశాధికారిగా కేఎస్.నాగేశ్వర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఇమ్మాన్యుయేల్ జేమ్స్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్, పీయూ వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్, సంఘం సభ్యులు టీపీఎస్.రంగారావు, రమేశ్, శంకర్‌లింగం, ప్రేమ్‌రాజ్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ యువతకు ఆదర్శం


మహమ్మదాబాద్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు


నిజాలాపూర్‌లో..


జిల్లా కేంద్రంలో..

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: భగత్‌సింగ్ జీవితం యువతకు ఆదర్శప్రాయమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ పేర్కొన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రాజేంద్రనగర్‌లో విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. భరత్, ఈశ్వర్, నందు పాల్గొన్నారు.

పీయూలో..

పాలమూరు యూనివర్సిటీలో భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని ఏబీవీపీ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆంజనేయులు, జైపాల్, శ్రీను, అంజి, నీరేష్, కురుమూర్తి పాల్గొన్నారు.

అడ్డాకుల: నిజాలాపూర్‌లో జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, కృష్ణయ్య యాదవ్, రామలింగం, శ్రీనివాస్‌సాగర్ పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: భగత్‌సింగ్ యువజన సంఘం సభ్యులు వేణుగౌడ్, వెంకటేశ్ తదితరుల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో కార్యక్రమం నిర్వహించారు. విష్ణువర్ధన్, రాఘవేందర్, శ్రీకాంత్, గౌరీశంకర్ పాల్గొన్నారు.